# దుమ్ము లేపుదాం..
# దమ్ము చూపుదాం..

- రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే అధికారం
- సోషల్ మీడియాలో ప్రభుత్వ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి
- ప్రతి బూత్ స్థాయికి చేరేలా ప్రణాళిక సిద్ధం చేయాలి
- సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి
- ఆళ్లపల్లి మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం
- మండలంలో 11 బూత్ స్థాయిలో సోషల్ మీడియా కమిటీ ఎంపిక
- ఆళ్లపల్లి మండల సమన్వయ కర్తగా దొడ్డు రాము నియామకం

## పినపాకలో రేగా గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



**ఆళ్లపల్లి, అక్టోబర్27(కెరటం ప్రతినిధి)**

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ సోషల్ మీడియా దమ్ము చూపిద్దామని, బీఆర్ఎస్ పార్టీని గెలిపించడంలో దుమ్ము లేపుదామని, పినపాకలో రేగా గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని, రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే అధికారమని, సోషల్ మీడియాలో ప్రభుత్వ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి బూత్ స్థాయికి చేరేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి అన్నారు. ఆళ్లపల్లి మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం శుక్రవారం ఆళ్లపల్లిలోని 18వ బూత్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆళ్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి షేక్.బాబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆళ్లపల్లి మండలంలో ఉన్న 11 బూత్‌లలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా బూత్ స్థాయి అధ్యక్షులను నియమించగా, ఆళ్లపల్లి మండల స్థాయిలో సమన్వయకర్తగా దొడ్డు రామును నియమించారు. ముందుగా ఈ ముప్పై రోజులు రేగన్న గెలుపుకోసమే మా ఆరాటం.. మా పోరాటం సోషల్ మీడియా ప్రచారంలో నేటి నుంచి ఒకపై యుద్ధమే..అన్న ప్రతిజ్ఞను సోషల్ మీడియా సభ్యులతో చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సూచనల మేరకు ఆళ్లపల్లిలో సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్క సోషల్ మీడియా కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, పినపాకలో రేగన్న గెలుపే లక్ష్యంగా శ్రమించాలన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరేలా ప్రచారం చేయాలన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే రేగన్నతో సాధ్యమని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు చైతన్యం పొందుతూ సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సారు.. కారు.. రాబోయేది బీఆర్ఎస్ సర్కారు అని, బంగారు తెలంగాణ నిర్మాణంలో తమ వంతుగా భాగస్వాములు కావాలని, అందుకు సీఎం కేసీఆర్ గెలుపే లక్ష్యంగా ప్రతి క్షణం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ



ఆళ్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాబా, గుండాల సొసైటీ డైరెక్టర్ ఈసం సాంబశివరావు, సోషల్ మీడియా సభ్యులు వానపాకుల విశ్వనాథ్, కండె మహేష్, కొమరం సతీష్, కండె ప్రవీణ్, పార్టీ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దొడ్డు రాము

# సారు.. కారు..
# బీఆర్ఎస్‌దే సర్కారు..

## రేగా గెలుపులో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి

- బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సత్తా చాటుదాం..
- సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి
- గుండాల మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం
- మండలంలో 15 బూత్ స్థాయిలో సోషల్ మీడియా కమిటీ ఎంపిక
- గుండాల మండల సమన్వయ కర్తగా దుర్గం సృజన్ నియామకం



గుండాల మండల సమన్వయకర్త దుర్గం సృజన్

**గుండాల, అక్టోబర్27(కెరటం ప్రతినిధి)**

సీఎం కేసీఆర్ సారు.. కారు.. బీఆర్ఎస్‌దే రాబోయే సర్కారు అని, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు గెలుపులో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సత్తా చాటుదామని సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి అన్నారు. గుండాల మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం శుక్రవారం గుండాలలోని ఎస్సీ కమ్యునిటీ హాల్‌లో నిర్వహించారు. గుండాల మండలంలో ఉన్న 15 బూత్‌లలో



బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా బూత్ స్థాయి అధ్యక్షులను నియమించగా, గుండాల మండల స్థాయిలో సమన్వయకర్తగా దుర్గం సృజన్‌ను నియమించారు. ముందుగా ఈ ముప్పై రోజులు రేగన్న గెలుపుకోసమే మా ఆరాటం.. మా పోరాటం సోషల్ మీడియా ప్రచారంలో నేటి నుంచి ఇకపై యుద్ధమే..అన్న ప్రతిజ్ఞను సోషల్ మీడియా సభ్యులతో చేయించారు. అనంతరం కర్నే మురళి మాట్లాడుతూ... ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సత్తా చూపించాలని, అందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులై పనిచేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని, బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేప పథకాలను ప్రతి గడపకూ వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల అధ్యక్షులు పద్మారావు, గుండాల మండలం సోషల్ మీడియా కమిటీ



సభ్యులు దుర్గం ప్రణయ్‌కుమార్, జనగం అశోక్, బొమ్మెర్ల శ్రీకాంత్, విఘ్నేష్, జీవన్, కులదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.